షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక








సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 28 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-


# బీసీల గణన తర్వాతే స్థానిక ఎన్నికలు



- స్థానిక సంస్థలు ఎన్నికలు తరుముకొస్తున్న వేళ దీనిపై ప్రభుత్వం ఏం చేయబోతోందనే చర్చ
- త్వరలోనే కులగణనకు సంబంధించిన ప్రకటన వస్తుందన్న టీపీసీసీ చీఫ్
- తెలంగాణలో బీసీలకు అండగా ఉండటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుంది
- మూడు నాలుగు రోజుల్లో కీలకమైన కులగణన గైడ్‌లైన్స్

హైదరాబాద్

దేశవ్యాప్తంగా కులగణన చేపయాలని పట్టుబడుతున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఇప్పటి వరకు ఆ అంశంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. స్థానిక సంస్థలు ఎన్నికలు తరుముకొస్తున్న వేళ దీనిపై ప్రభుత్వం ఏం చేయబోతోందనే చర్చ అయితే నడుస్తోంది. ఇలాంటి టైంలో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అన్నింటిపై చాలా మందిలో ఉన్న అనుమానాలపై క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్లో జరిగిన ఓ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. కామారెడ్డి డిక్లరేషన్కు అనుగుణంగా సమగ్ర కులగణన, బీసీ రిజర్వేషన్ల పెంపు అంశంపై జరిగిన ఈ సమావేశంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే కులగణనకు సంబంధించిన ప్రకటన వస్తుందని అన్నారు. తెలంగాణలో బీసీలకు అండగా ఉండటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు - మిగతా3లో



## ఎన్నికల వేళ.. కాంగ్రెస్ పార్టీ కొరడా

- 13 మంది నాయకులపై క్రమశిక్షణా చర్యలు
- ఆరేళ్ల పాటు పార్టీ నుంచి వారిని బహిష్కరిస్తూ ఆదేశాలు జారీ
- ఇండిపెండెంట్లుగా బరిలోకి దిగడంతో కాంగ్రెస్ ఈ క్రమశిక్షణా చర్యలు
- ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఒక ప్రకటన

# 500 కోట్ల పెరుగుదలపై విజిలెన్స్ గురి

- అంచనాలను అప్పటి ప్రభుత్వం అమాంతంగా పెంచేసిందా?
- నిర్మాణానికి 1000 కోట్లు దాటేసిందా?
- బీఆర్ఎస్ పార్టీకి కష్టాలు రెట్టింపు అవుతున్నాయి.
- ఓ వైపు కాళేశ్వరం.. ఇంకోవైపు విద్యుత్ కోనుగోళ్ల అంశం.
- మరోవైపు వరంగల్ టిమ్స్ నిర్మాణంపై విచారణలు




హైదరాబాద్

తెలంగాణ సెక్రటేరియేట్ నిర్మాణానికి ఖర్చు ఎంత? అంచనాలను అప్పటి ప్రభుత్వం అమాంతంగా పెంచేసిందా? నిర్మాణానికి 1000 కోట్లు దాటేసిందా? ఐటీ సామాగ్రికి సైతం అదనంగా ఖర్చు చేసిందా? ఆ ఖర్చుని చూసి అధికారులు నోరెళ్లబెట్టారా? తాజాగా అందుకున్న సమాచారం మేరకు విజిలెన్స్ విచారణ జరుగుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి కష్టాలు రెట్టింపు అవుతున్నాయి. ఓ వైపు కాళేశ్వరం.. ఇంకోవైపు విద్యుత్ కోనుగోళ్ల అంశం.. మరోవైపు వరంగల్ టిమ్స్ నిర్మాణంపై విచారణలు జరుగుతున్నాయి. ఈ జాబితాలోకి తెలంగాణ సెక్రటేరియేట్ చేరిపోయినట్టు తెలుస్తోంది. - మిగతా3లో

## కేరళలో రెండో మంకీ పాక్స్ కేసు నమోదు

- దేశంలో మూడోది.. వెల్లడించిన కేరళ ఆరోగ్య శాఖ
- విదేశాల నుంచి ఎర్నాకులం తిరిగి వచ్చిన వ్యక్తికి వ్యాధి
- ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడి



# భారత్‌కు బిగ్ బూస్ట్

- భారత్ ప్రయత్నాలకు అంతర్జాతీయంగా మద్దతు
- ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వంకై యూకే మద్దతు
- యూఎన్ఎస్సీలో మరిన్ని దేశాలు ప్రాతినిధ్యం వహించాలి
- భద్రతా మండలిలో తగినన్ని సభ్యదేశాలు లేనంతవరకూ ప్రతిపక్ష ప్రయోజనాలకు అనుగుణంగా ముందుకు సాగడం కష్టం.
- ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 79వ సెషన్‌లో బ్రిటన్ ప్రధాని కైర్ స్టార్మర్



## కేసీఆర్ పాలనలో తెలంగాణకు చేసింది ఏంటంటే శూన్యం



- అధికారంలో ఉంటే ఒకలా.. అధికారం కోల్పోతే మరోలా తాము మాట్లాడం
- మూసీ అక్రమ నిర్మాణాలపై మంత్రి పొన్నం
- మూసీ రివర్ బెడ్ నివాసాల సర్వే జరుగుతుంది
- అక్రమ కట్టడాలు అయినా.. ఇళ్లను కోల్పోయిన వారికి పునరావాసం కల్పిస్తాం
- ఎన్నికలకు ముందు రింగ్ రోడ్డును రూ. 7వేల కోట్లకు బీఆర్ఎస్ ప్రభుత్వం అమ్ముకుంది

# బోడుప్పల్ మేయర్ ఏక పక్ష నిర్ణయాలపై మండి పడ్డ బిజెపి కార్పొరేటర్ సామల పవన్





షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబరు 27

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం కౌన్సిల్ సమావేశం లో అధికార పార్టీ సభ్యులు బిజెపి కార్పొరేటర్ సామల పవన్ రెడ్డి మధ్య సమావేశం రసాభాసగా గా సాగింది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో బిజెపి కార్పొరేటర్ సామల పవన్ మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుండి మేయర్ గా ఎన్నికైన బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ ఏక పక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని బిజెపి బిఆర్ఎస్ కార్పొరేటర్ లు సమావేశంలో నిరసన తెలిపామన్నారు. అభివృద్ధి నిధులన్నీ ఇరవై రెండు మంది కాంగ్రెస్ కార్పొరేటర్ లకే కేటాయించారని బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు చెందిన ఆరుగురు కార్పొరేటర్ లకు నిధులు కేటాయించకుండా సమావేశం నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ మేయర్ పోడియం ముందు నినాదాలు చేస్తూ నిరసన తెలిపామన్నారు. మేము కూడా ప్రజల చేత ఎన్నుకోబడిన కార్పొరేటర్ లమే కదా అన్ని డివిజన్ లో కార్పొరేటర్ లకు సమానంగా నిధులు కేటాయించాలి,కానీ కాంగ్రెస్ పార్టీ ఎజెండాగా కౌన్సిల్ ను నడిపిస్తు కేవలం కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లకే అభివృద్ధి నిధులు కేటాయిస్తారా బిజెపి పార్టీ కార్పొరేటర్ పవన్ రెడ్డి డివిజన్ కు నిధులు కేటాయించరా అంటూ ఆందోళన చేస్తే గాని నిధులు కేటాయించే పరిస్థితి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఏర్పడింది అన్నారు. ఇకనైనా సుమారు నాలుగు నెలల సమయం ఉన్నందున వేసిన రోడ్లను తీసి మళ్లీ వేసే వాటికి కాకుండా జెన్యూన్ గా జరిగే అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకోబడిన కార్పొరేటర్ ల అందరికీ సమాన దృష్టితో అన్ని డివిజన్ లకు సమానంగా నిధులు కేటాయించాలన్నారు.

## నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు
- నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముర్ము
- హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- ఉదయం తొమ్మిది గంటల నుంచి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపు
- బేగంపేట నుంచి బొల్లారం వరకు ట్రాఫిక్ మళ్లింపు ఉంటుందన్న అడిషనల్ సీపీ



# తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని వదిలేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ




**– కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**

**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 27 :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తన మంత్రి పదవిని తృణ ప్రాయంగా వదిలేసిన గొప్ప వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా జువ్వాడి కృష్ణారావు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అని చివరగా తెలంగాణ వచ్చిన తర్వాత మొదటిసారి ఆయన జయంతి వేడుకలను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అధికారికంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి కాంగ్రెస్ నాయకులు పుంధ్ర శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య వైస్ చైర్మన్ నారాయణ డైరెక్టర్ నుతిపెల్లి రాజం సిరిపురం రవీందర్ బండారి రమేష్ ఎర్ర భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 27:** కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్య అతిథిలుగా హాజరైన పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళి మాట్లాడుతూ ఈనాటి యువతకు నాయకులకు కొండా లక్ష్మణ్ బాపూజీ ఆదర్శనీయమని తెలిపారు. అనంతరం ఆలేరు పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనమైన పద్మశాలి ముద్దుబిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని చెప్పారు. స్వదేశీ క్విట్ ఇండియా జాయిన్ ఇండియా తెలంగాణ తొలి మలి దశ ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన మహానీయుడని మలిదశ ఉద్యమంలో తన సొంత ఇల్లు జలదృశ్యము ఉద్యమాన్ని





నడపడం కోసం ఇచ్చిన త్యాగమూర్తి లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతిన్న ప్రతిసారి తన నిరసన గళాన్ని వినిపించిన మహనీయుడు లక్ష్మణ్ బాపూజీ అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతి రాములు కందగట్ల నరేందర్ బింగి నరసింహులు ఆడెపు బాలస్వామి గుజ్జ అశోక్ బడుగు జహంగీర్ కటకం బాలరాజు బేతి శ్రీనివాస్ భోగ వెంకటాచలం ఆలేరు చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు గట్టు రాజు ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీధర్ కొండ కిషోర్ అమృతం నరసింహులు ఆడెపు రాములు బేతి బాలరాజు బిర్రు లక్ష్మీపతి రాపల్లి విక్రమ్ భోగ సంతోష్ చిట్టిమిళ్ల సిద్ధి రాములు ఉదయ్ ఎలగందుల సురేష్ రాచర్ల నర్సింహులు రాం నర్సయ్య పద్మ సుదర్శన్ రేగోటి వెంకటేశం సందే ఉప్పలయ్య సీత నవీన్ పాశికంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు




**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 27:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్ మాట్లాడుతూ తొలి దశ తెలంగాణ ఉద్యమంలో బాపూజీ పాత్ర ఎంతో గొప్పదని తెలియజేశారు తదనంతరం యువ టూరిజం క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఇట్టి కార్యక్రమాలలో ప్రిన్సిపల్ గౌసూర్ రెహమాన్ ఎన్ ఎస్ ఎస్ పిఓ గంగా ప్రసాద్ అధ్యాపకులు నటరాజన్ ప్రశాంత్ సుబ్రహ్మణ్యం శ్రీనివాస్ స్వరూప నవీన అమీనా ఫాతిమా హబీబ్ ఇమ్రాన్ మొజుద్దీన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కోరుట్ల బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 27:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ బిజెపి ఆధ్వర్యంలో బాపూజీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న సమరయోధుడు గైర్ ముల్కీ ఉద్యమంలో గర్జించిన తెలంగాణ వీరుడు తెలంగాణ సాధన కోసం పదవులను లెక్క చెయ్యని త్యాగ ఘనుడు మలిదశ తెలంగాణ ఉద్యమ మార్గదర్శి బుడుగు బలహీన వర్గాల చైతన్యానికి ఆత్మ గౌరవానికి ప్రతీక కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు బాపూజీ విగ్రహ కమిటీ పురపాలక శాఖ నిర్వహించిన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్ కౌన్సిలర్ పెండెం గణేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యాల నవీన్ మాజీ పట్టణ అధ్యక్షులు చిరుమల్ల ధనుంజయ్ కైరం కొండ రాజు గంగాధర్ జక్కుల ప్రవీణ్ జక్కుల లక్ష్మీనర్సయ్య కటకం వినయ్ విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మున్సిపల్ కమిషనర్ వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు పట్టణ ప్రజలు వివిధ కుల సంఘాల నాయకులు పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బెజ్జారపు శ్రీనివాస్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 27 :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్ కంబ సురేష్ మెట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఇల్లెందుల రాజు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఆయన వెంట పాల్గొన్నారు

## లక్ష్మణ్ బాపూజీ కి నివాళులర్పించిన మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబర్ 27:** కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేశ్వర్ శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలో గల లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**మంత్రి దామోదర నేతృత్వంలో కోట్లల్లో అభివృద్ధి**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్**



**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి సెప్టెంబరు 27:** మెదక్ జిల్లా టేక్మాల్ మండలం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన టేక్మాల్ లో మాట్లాడుతూ..

నిరుపేదలకు అండగా ఉంటూ అభివృద్ధి ఫలాలను అందించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ నేతృత్వంలో టేక్మాల్ మండలంలో ఇదివరకే 30 కోట్లకు పైగా అభివృద్ధి జరిగిందన్నారు. మోడల్ స్కూల్ కేజీ బీవీ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల మరమ్మతు లతో పాటు ఆయా గ్రామాల్లోని సిసి రోడ్లు తో పాటు ఇతర పనులు ముమ్మరంగా జరిగాయని చెప్పారు. మారుమూల ప్రాంతమైన టేక్మాల్ మండలంలోని ఎల్లుపేట గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తీసుకువచ్చి రూపాయలు 2.45 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణంతో ఎంతోమంది గ్రామీణ ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: శంభీపూర్ రాజు ...




**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 27:** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని ఎమ్మెల్సీ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభిపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 27:** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు తెలంగాణ సాధన ఉద్యమ యోధుడు మాజీ మంత్రి దివంగత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కొరకు చేసిన పోరాటాన్ని సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి మండల అధ్యక్షులు తిప్పి రెడ్డి అంజిరెడ్డి పొన్నాల రమేష్ మాజీ సర్పంచ్ గూడూరు తిరుపతి ఆడెపు రమణ జాకీర్ ఉల్లెందుల రమేష్ నాగరాజు పుల్లూరు వెంకటేశు ప్రసాద్ చరణ్ సింగ్ షేక్ మహమ్మద్ షాహిద్ ముఖీమ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని నిర్వహించిన పద్మశాలీలు



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 27:** కోరుట్ల పట్టణంలోని స్థానిక కార్గిల్ చౌక్ వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద విగ్రహ కమిటీ అధ్యక్షులు ముల్క ప్రసాద్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్ ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు విగ్రహ కమిటీ చైర్మన్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ శ్రీమతి అన్నం లావణ్య అనిల్ మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి హాజరై మాట్లాడుతూ బాపూజీ తెలంగాణ కొరకు తుది శ్వాస వరకు పోరాటం చేసిన గొప్ప నాయకులని కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లు ఏంబేరి నాగభూషణం పెండం గణేష్ మోర్తాడ్ లక్ష్మినారాయణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గుంటుక ప్రసాద్ సీనియర్ నాయకులు గడ్డం మధు జిల్లా ధనుంజయ్ ఆడెపు మధు గుండేటి రాజశేఖర్ రాజారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు మచ్చ కవిత బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ విగ్రహ కమిటీ ఉపాధ్యక్షులు ఆడెపు నరేష్ ప్రధాన కార్యదర్శి కస్తూరి రమేష్ సహాయ కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ కోశాధికారి మనోజ్ పద్మశాలి సంఘం యువత అధ్యక్షుడు జక్కుల ప్రవీణ్ ఎక్కల్ దేవి నవీన్ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ ప్రజా సంఘాల నాయకుడు పేట భాస్కర్ పద్మశాలి సంఘం నాయకులు సభ్యులు వివిధ కుల సంఘాల నాయకుల అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం

- 5వ డివిజన్ లో మంచినీటి సమస్య పరిష్కరించాలన్న కార్పొరేటర్ సింగిరెడ్డి
- 50 లక్షలతో అల్మాస్ కుంట స్మశాన వాటిక అభివృద్ధికి ఆమోదం




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబరు 27:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ తోటకూర అజయ్ యాదవ్ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన మంచినీటి సమస్యకు పరిష్కారం చూపాలని అదే విధంగా అల్మాస్ కుంట సమీపంలోని స్మశాన వాటిక ను అభివృద్ధి పరిచే ప్రహరీ గోడను నిర్మించాలని సమావేశంలో సభ అధ్యక్షుడికి విన్నవించారు. త్వరలోనే డివిజన్ లో మంచినీటి సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని స్మశాన వాటిక అభివృద్ధికి ప్రహరి గోడ నిర్మాణానికి 50 లక్షల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అందుకు కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి మేయర్ డిప్యూటీ మేయర్ లకు పాలకవర్గ సభ్యులకు ఐదవ డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అక్టోబరు 4న చలో జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 27:** అక్టోబర్ 4న జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడికి తరలి రావాలని జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో రైతు నాయకులు పిలుపునిచ్చారు మెట్ పల్లి మండలం మూడు బొమ్మల మేడిపల్లి రాజేశ్వరరావు పేట సత్తక్కపల్లి సంస్థాన్ బండ లింగా పూర్ జగ్గసాగర్ ఆత్మకూర్ కొండ్రికర్ల మెట్ల చిట్టా పూర్ కోనరావు పేట చౌల మద్ది పెద్దా పూర్ గ్రామంలో రైతుల సమావేశం లో జగిత్యాల జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు పాల్గొని మాట్లాడుతూ అక్టోబరు 4న జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఏలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణ మాఫీ చేయాలని ఎకరానికి 15000 రైతు భరోసా అలాగే వరికి క్వింటాలుకు 500 బోనస్ ప్రకటించాలని కోరుతూ చేపట్టిన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి రైతు నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి మిట్టపల్లి తిరుపతి రెడ్డి నోముల నరసింహా రెడ్డి పిడుగు సందయ్య బందెల మల్లయ్య సోమిరెడ్డి బుచ్చిరెడ్డి కుంట చిన్నారెడ్డి యాల్ల తిరుపతి రెడ్డి గడ్డం రాజారెడ్డి
మారు జనార్దన్ రెడ్డి రైతు సంఘం ప్రతి నిధులు రైతులు పాల్గొన్నారు

# పీఏసీ ఎస్ చైర్మన్ పై కాంగ్రెస్ దాడికి బిఆర్ఎస్ నిరసన

- అవిశ్వాసం, అవినీతి ఆరోపణలు వీగిపోవడంతో కాంగ్రెస్ లో అసహనం
- వాటి ఫలితంగా నే భౌతిక దాడులకు దిగుతున్న కాంగ్రెస్ నాయకులు-
- హత్యారాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్
- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప





**షణ్ముఖ వెలుగు టేక్మాల్ ప్రతినిధి సెప్టెంబరు 27:** టేక్మాల్ పీఏసీ ఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డిపై కాంగ్రెస్ చేసిన దాడికి నిరసనగా బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. టేక్మాల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలతో టేక్మాల్ చౌరస్తా నుంచి పోలీస్ స్టేషన్ వరకు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. హత్యా రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ గుండాలు ఖబడ్దార్... కాంగ్రెస్ నిరంకుశం నశించాలి అంటూ మంత్రి దామోదర రాజనర్సింహా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగింది. అనంతరం దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐ రేణుక కు వినతి పత్రాన్ని అందించారు. చైర్మన్ పై దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసి మండలంలో శాంతి భద్రతలకు చర్యలు తీసుకోవాలన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై హత్యాయత్నం కేసు నమోదు చేయనట్లైతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.
ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందని నాయకుడు అతని అనుచరుడు ప్రశాంతంగా ఉన్న మండలంలో హత్యా రాజకీయాలకు పాల్పడటం సరైందని కాదన్నారు. గత 30 ఏళ్ల టేక్మాల్ చరిత్రలో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోలేదని పార్టీలు మారిన కొందరు కాంగ్రెస్ నాయకులు ఇలాంటి నీచ దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. రైతులకు సంపూర్ణ రుణమాఫీ నాలుగు వేల రూపాయల పింఛన్ కాంగ్రెస్ ప్రకటించిన ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం ఇలాంటి వ్యక్తులను మంత్రి దామోదర రాజనర్సింహా ప్రోత్సహించడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తూ హత్యా రాజకీయాలకు పాల్పడే వారిని ఏ రాజకీయ పార్టీ లైనా ప్రోత్సహించకూడదని అన్నారు. చైర్మన్ పై అవిశ్వాసం పెట్టగా వీగిపోయిందని దీంతో అవినీతి ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేయగా విచారణ జరిగిందని అందులో ఎలాంటి ఆధారాలు లేకపోవడం వల్ల సహనాన్ని కోల్పోయిన కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం పని చేసే సొసైటీలో రాజకీయాలకు తావులేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు సిద్దయ్య బసంతరావు రమేష్ నాయక్ రవి సలీం సుధాకర్ గోవింద చారి మహేందర్ మల్లేషం హన్మగౌడ్ సురేందర్ రెడ్డి రజాక్ ధనుంజయ బన్నయ్య దుర్గయ్య పులి మల్లేషం యాదయ్య రాజేందర్ దుర్గేష్ సంగయ్య సత్యనారాయణ రమేష్ యాదగిరి సాయిబాబా జయవర్ధన్ చంద్రశేఖర్ వేముల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కలలుకన్న అసమానతలు లేని
# సమ సమాజం కై పోరాడుదాం

డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 27:** సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు . జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పసుల అంజయ్య పాల్గొని మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 27న పంజాబ్ రాష్ట్రంలో జన్మించాడని 13 ఏళ్ల వయసులోనే సహాయ నిరాకరణోద్యమం భగత్ సింగ్ పై ప్రభావం చూపించి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో స్వేచ్ఛని రగిలించి స్వరాజ్య సాధన పోరాటంలో చిరుప్రాయంలోనే ఉరికంబాని సైతం ముద్దాడుతూ ప్రాణాలు వదిలిన ధీరుడని భగత్ సింగ్ ఆశయ సాధన కోసం సమ సమాజ స్థాపన కోసం పేద ధనిక బేధం లేని సమాజం కోసం యువతి యువకులు పోరాడాలని విద్య వైద్యం ఉద్యోగ కల్పనలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని దేశంలో సంపదను మొత్తం రాజకీయ నాయకుల ముసుగులో ఉన్న పెద్దపెద్ద కార్పోరేట్ సంస్థలకు అప్పుజెప్పి దేశ సంపదను లూటీ చేస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కరుణాకర్ శ్రీనివాస్ వంశీ నగేష్ విష్ణు తదితరులు పాల్గొన్నారు

## మెట్ పల్లి లో ఘనంగా
# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 27:** రాజకీయ పార్టీలకు అతీతంగా మెట్ పల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా 109 జయంతి వేడుకలను నిర్వహించారు
ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉప్పెన లాంటి యువతరాన్ని నిలువెత్తు ఆయుధంగా మలచిన సాయుధ పోరాట సారధి అని ఆయన సేవలను కొనియాడుతూ నివాళులు అర్పించి ఘనంగా జయంతి వేడుకలను మెట్ పల్లి పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ బిజెపి నాయకులు ఇల్లెందుల శ్రీనివాస్ పాల్గొని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు తెలంగాణ కోసం పోరాటం చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ పద్మశాలి సంగం అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం ప్రధాన కార్యదర్శి సంకు ఆనంద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు భీమ నాతి సత్యనారాయణ గుంటుక గౌతమ్ అన్నం నాగరాజు బేతు భాస్కర్ బేతు లక్ష్మణ్ గజం రవి గుజ్జేటి శ్రీనివాస్ ధ్యావనపల్లి గణేష్ విజయేందర్ నరేష్ గంగాధర్ ఆడెపు రాజేశ్వర్ శివాజీ గంగాధర్ సాయి దువ్వ నరసయ్య చిలువేరి




ప్రసాద్ 24 వార్డుల పద్మశాలి సేవా సంఘ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## జమ్మికుంట ఎంఈఓ ను సన్మానించిన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 27:** జమ్మికుంట మండల ఎంఎన్ఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మంతెన హేమలత మండల ఎంఈఓ గా అదనపు బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా జమ్మికుంట మండలం లోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల తరపున సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్స్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధిలో ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకు రావచ్చని ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచుతూ మండలం జిల్లాలో ఆదర్శంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ గుడిమిల్ల బలరాం దెబ్బేట రవీందర్ ఏం నాగరాజు డి నాగరాజు ఎండి రజాక్ వేణుగోపాల్ రాజి రెడ్డి ఏ.శ్రీనివాస్ విజయ్ మహిళా ఉపాధ్యాయులు జ్యోతి శ్యామల అనిత రాణి సునీత తదితరులు పాల్గొన్నారు



## కేరళలో రెండో మంకీ పాక్స్ కేసు నమోదు...



కేరళలో మరో మంకీ పాక్స్ కేసు నమోదైంది. ఇటీవల విదేశాల నుంచి ఎర్నాకులం తిరిగి వచ్చిన వ్యక్తికి ఈ వ్యాధి నిర్ధారణ అయింది. ఈ మేరకు కేరళ ఆరోగ్య శాఖ వెల్లడించింది. అతడి నమూనాలను పరీక్షలకు పంపించగా పాజిటివ్‌గా తేలిందని తెలిపారు. ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉందని తెలిపింది. కేరళలో ఇది రెండో కేసు. భారత దేశంలో మాత్రం ఇది మూడో కేసు. సెప్టెంబర్ 9న తొలి మంకీ పాక్స్ కేసు నమోదయింది. అంతకుముందు, సెప్టెంబర్ 18న యూఏఈ నుంచి మలప్పురానికి వచ్చిన వ్యక్తికి మంకీ పాక్స్ నిర్ధారణ అయినట్టు ఆరోగ్య శాఖ ధృవీకరించింది. ప్రపంచవ్యాప్తంగా చూస్తే... 122 దేశాల్లో 99,518 మంకీ పాక్స్ కేసులు నమోదయినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. మంకీ పాక్స్ ఆఫ్రికా దేశాల్లో విస్తృతంగా వ్యాప్తిస్తుండటంతో అక్కడ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించారు. ఈ నేపథ్యంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మన దేశంలో పలు మార్గదర్శకాలను జారీ చేసింది.

## ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ కొరడా



**చండీగఢ్:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ కొరడా ఝులిపించింది. 13 మంది నాయకులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. ఆరేళ్ల పాటు పార్టీ నుంచి వారిని బహిష్కరిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలు తక్షణం అమల్లోకి వచ్చినట్టు ఒక ప్రకటనలో తెలిపింది. పార్టీ అధికారికంగా ప్రకటించిన అభ్యర్థులకు పోటీగా ఈ 13 మంది నేతలు ఇండిపెండెంట్లుగా బరిలోకి దిగడంతో కాంగ్రెస్ ఈ క్రమశిక్షణా చర్యలు తీసుకుంది. పార్టీ బహిష్కరణ వేటు పడిన ప్రముఖ నేతల్లో గల్బా ఎస్‌సీ నియోజకవర్గానికి చెందిన నరేష్ ధాండే, జింద్ నుంచి ప్రదీప్ దిల్, పుంద్రి నుంచి సజ్జన్ సింగ్, పానిపట్ రూరల్ నుంచి విజయ్ జైన్ తదితరులు ఉన్నారు. తిరుగుబాటు నేతలను పార్టీ నుంచి బహిష్కరిస్తూ కాంగ్రెస్ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు ఉదయ్ భాను ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల్లో ఐక్యత, క్రమశిక్షణకు పార్టీ కట్టుబడి ఉందనే సంకేతాలిచ్చారు. తొలుత టిక్కెట్ల కేటాయింపుల విషయంలో పలువురు నేతలు అసంతృప్తి వ్యక్తం చేయడంతో పార్టీ అధిష్టానం వారికి నచ్చచెప్పింది. అయినప్పటికీ కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయాలని నిర్ణయించుకోవడంతో అది 13 మంది పార్టీ నేతల బహిష్కరణకు దారితీసింది. పార్టీ అదేశాలతో సీనియర్ నేత, మాజీ మంత్రి సంపత్ సింగ్ నల్వా సీటు నుంచి తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. బవానీ ఖెర సెగ్మంట్ నుంచి పోటీని రామ్ కిష్ ఫౌజి విరమించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే జస్బీర్ మలౌర్ సైతం పోటీ నుంచి తప్పుకున్నారు. అక్టోబర్ 5న హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, 8న ఫలితాలు వెలువడతాయి.

## తిరుపతి లడ్డూ కల్తీ వివాదం వేళ..
## అయోధ్య రామ మందిరం కీలక నిర్ణయం



భక్తులు మహాప్రసాదంగా భావించే తిరుమల లడ్డూ కల్తీ వివాదం వేళ అయోధ్య రామ మందిరం నిర్వాహకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. బాల రాముడికి బయటి సంస్థలు తయారుచేసిన ప్రసాదాలను నైవేద్యంగా పెట్టడంపై నిషేధం విధించారు. ఆలయ పూజారుల సమక్షంలో తయారుచేసిన ప్రసాదాలనే బాలరాముడికి నైవేద్యంగా పెట్టాలని, భక్తులకు ప్రసాదంగా అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ తెలిపారు. మహాప్రసాదంగా భావించే తిరుమల లడ్డూ కల్తీ వివాదం దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన విషయం తెలిసిందే. వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి, జంతువుల కొవ్వు ఉపయోగించారన్న ఆరోపణలు పెద్ద దుమారం రేపుతున్నాయి. ఈ లడ్డూ కల్తీ వ్యవహారంపై దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. అదే సమయంలో ఆలయాల్లో పెట్టే ప్రసాదం స్వచ్ఛతపై భక్తుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో అయోధ్య ఆలయ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా విక్రయిస్తున్న నెయ్యి స్వచ్ఛతపై రామ మందిరం ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ అనుమానం వ్యక్తం చేశారు. 'దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ ఆలయాలు, మఠాల్లో బయట ఏజెన్సీలు తయారు చేసిన ప్రసాదాలను పూర్తిగా నిషేధించాలి. దేవుళ్లకు ప్రసాదం ఆలయ అర్చకుల పర్యవేక్షణలోనే తయారు చేయాలి. అటువంటి ప్రసాదాన్ని మాత్రమే సమర్పించాలి' అని ఆయన అన్నారు. అదే సమయంలో తిరుపతి బాలాజీ లడ్డూ ప్రసాదంలో కొవ్వు, మాంసాహారం వినియోగిస్తున్నారనే ఆరోపణలపై దేశవ్యాప్తంగా వివాదాలు తీవ్రమవుతున్నాయని ఆయన అన్నారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా భక్తులు, సాధుసన్యాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. దీనిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్కెట్లో అమ్ముతున్న నూనె, నెయ్యిల నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## ఛఠ్ పూజ, దీపావళి నేపథ్యంలో రైల్వే కోచ్‌లు పెంపు

రైలు ప్రయాణికులకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుభవార్త చెప్పారు. ఛఠ్ పూజ దీపావళి నేపథ్యంలో రైల్వే కోచ్‌ల సంఖ్యను పెంచుతున్నట్లు ప్రకటించారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని 12,500 కోచ్‌లు అదనంగా జత చేసినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. 'ఈ పండుగ సీజన్‌లో 108 రైళ్లలో జనరల్ కోచ్‌ల సంఖ్యను పెంచాం. ఛఠ్ పూజ, దీపావళి ప్రత్యేక రైళ్లకు 12,500 కోచ్‌లు అదనంగా జత చేశాం. 2024-25లో పండగ వేళల్లో ఇప్పటి వరకూ మొత్తం 5,975 రైళ్లను నడపనున్నట్లు ప్రకటించాం. ఈ నిర్ణయం దాదాపు కోటి మందికిపైగా ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఈజీగా తమ గమ్యస్థానాలను కోరుకొనేందుకు సాయపడుతుంది. 2023-24లో పండుగల సీజన్‌లో 4,429 ప్రత్యేక రైళ్లను నడిపించాం' అని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కాగా, దసరా, దీపావళి, ఛట్ పూజ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ ఇప్పటికే ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. అక్టోబర్ 5 నుంచి నవంబర్ 12 వరకు ప్రయాణికులకు ఈ రైళ్లు అందుబాటులో ఉంటాయని పేర్కొంది. కాగా, ఏటా ప్రత్యేక సందర్భాల్లో రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను ప్రయాణికులకు అందుబాటులో ఉంచుతుందన్న విషయం తెలిసిందే. దసరా, దీపావళి, సంక్రాంతి వంటి పెద్ద పెద్ద పండగల దృష్ట్యా ఆయా మార్గాల్లో రైళ్లను నడుపుతుంటుంది. ఇక ఛఠ్ పూజ సమయంలోనూ రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. ఉత్తర భారతీయులు ఛఠ్ పూజను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకుంటారు.

# ప్రత్యేక తెలంగాణ కోసం
# మొదటి రాజీనామా చేసిందే కొండా లక్ష్మణ్ బాపూజీ



కల్వకుంట్ల సుజిత్ రావు

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి సెప్టెంబరు 27:** ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మెట్ పల్లి లోని సుజిత్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో నాయకులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపుజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఈ సందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ ఉద్యమకారుడు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటు పడిన కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వారికి ఘనంగా నివాళులు అర్పింస్తున్నామని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం నిబద్ధతతో పనిచేసి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. అతడిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాడు తెలంగాణ కోసం మంత్రి పదవి కి రాజీనామా చేసి త్యాగం చేసిన మొట్ట మొదటి నాయకుడు లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఫిషర్ మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ బాపూజీ వేములవాడ దేవస్థాన మాజీ డైరెక్టర్ కూన గోవర్ధన్ మెట్ పల్లి పట్టణ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుతుబ్ పాషా జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అశోక్ నియోజకవర్గ ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్ కల్లెడ గంగాధర్ రెబ్బాస్ మల్లేష్ బైండ్ల శ్రీకాంత్ దండ వేణి నర్సయ్య నల్లూరి సాగర్ కానుక దినేష్ సమీర్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో
# ఘనంగా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు




మున్సిపల్ ఛైర్మెన్ రాజేశ్వర్ రావు కమీషనర్ అయాజ్

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 27**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ అయాజ్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొలి మలితరం తెలంగాణ ఉద్యమాల్లో ముందుండి నడిపించిన వ్యక్తి లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తొలినాళ్లలో సమైక్యవాది అయిన బాపూజీ మొదట విశాలాంధ్రకు మద్దతు ప్రకటించినా ఆంధ్ర పాలకుల వివక్షను స్వయంగా ఎదుర్కొని తన అభిప్రాయాలను మార్చుకుని 1969 నాటి తెలంగాణ విముక్తి ఉద్యమానికి నాయకత్వం వహించిన మహోన్నత వ్యక్తి అని వారు అన్నారు. 1996 నుంచి మొదలైన మలిదశ ఉద్యమానికి కూడా అండగా నిలిచిన వ్యక్తి అని తెలంగాణ రాష్ట్ర సమితి కూడా ఆయన నివాసం 'జలదృశ్యం' లోనే పురుడు పోసుకుందని తెలంగాణ నినాదం ఎత్తుకున్న వారందరికీ అండగా నిలిచారన్నారు. 96 సంవత్సరాల వయసులో కూడా ఎముకలు కొరికే చలిని లెక్క చేయకుండా ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో తెలంగాణ కోసం దీక్ష చేసిన వ్యక్తి అయన అని పేర్కొన్నారు. హైదరాబాద్ విముక్తి పోరాటంలో విప్లవ పంథాను అనుసరించిన బాపూజీ స్వాతంత్ర్యానంతరం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉపసభాపతి గా మంత్రిగా శాసనసభ్యుడిగా సేవలందించారు. 1952లో బాపూజీ తొలిసారిగా ఆసిఫాబాదు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున శాసనసభకు ఎన్నికైనారని 1957లో చిన్నకొండూరు నుంచి విజయం సాధించి అదే సంవత్సరం శాసనసభ డిప్యూటి స్పీకరు గా ఎన్నికయ్యారన్నారు. ప్రత్యర్థి పాల్పడిన అక్రమాలపై కేసు వేసి విజయం సాధించారు. 1967లో భువనగిరి నుంచి విజయం సాధించారు. కాసు బ్రహ్మానంద రెడ్డి మంత్రివర్గంలో కేబినెట్ లో చిన్న తరహా కుటీర పరిశ్రమలు ఎక్సైజ్ శాఖ మంత్రి గా పనిచేస్తూ 1969లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేశారు. 1972లో భువనగిరి నుంచి ఎన్నికయ్యారు. 1973లో పి.వి.నరసింహారావు తర్వాత ముఖ్యమంత్రి అయ్యే అవకాశం చేజారింది. అప్పటి ప్రధాని

# ఆ ఐదు రాష్ట్రాలే ... దేశాభివృద్ధికి కీలకం



**న్యూఢిల్లీ :** ప్రపంచంలో ఐదో ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. రాబోయే ఐదేళ్లలో మూడో స్థానానికి చేరుకుంటామని అంటున్నారు ప్రధాని మోదీ. ఈమేరకు ఆయన చర్యలు కూడా చేపడుతున్నారు. అయితే దేశ ఆర్థికాభివృద్ధిలో దేశంలోని పలు రాష్ట్రాలు కీలకంగా వ్యవహరిస్తున్నాయి. దేశ తలసరి ఆదాయాన్ని మించి ఆ రాష్ట్రాల తలసరి ఆదాయం ఉంది. దీంతో దేశ జీడీపీ వృద్ధిలో కూడా ఆ రాష్ట్రాలే కీలకంగా మారాయి. గతంలో దేశ ఆర్థికాభివృద్ధిలో మహారాష్ట్ర కీలకంగా ఉండేది. కానీ ఇటీవల ఆ దేశ తలసరి ఆదాయం క్రమంగా తగ్గుతోంది. దీంతో దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలు కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాయి. దేశ జీడీపీలో 30 శాతం వాటా ఈ రాష్ట్రాలే కలిగి ఉన్నాయి. 1991 నాటి జాతీయ సగటుకన్నా ఎక్కువ. ఇక మహారాష్ట్ర వాటా 15 శాతం నుంచి 13.3 శాతానికి తగ్గింది. తలసరి ఆదాయంలో తెలంగాణ, ఢిల్లీ, హర్యాన దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నాయి. అత్యంత సంపన్న రాష్ట్రాలుగా నిలిచాయి. బిహార్, ఉత్తర ప్రదేశ్ అత్యల్ప జీడీపీతో చివరిస్థానంలో ఉన్నాయి. దీంతో దక్షిణాది రాష్ట్రాలే దేశ జీడీపీ వృద్ధికి దోహదం చేస్తున్నాయి. ఇక ప్రాంతీయ అసమానతలు పశ్చిమ బెంగాల్ వంటి పేద రాష్ట్రాల్లో కొనసాగుతున్నాయి. కర్ణాటక, కేరళ, తమిళనాడు వంటి రాస్త్రాలు దక్షిణాదిలో గణనీయమైన ఆర్థిక పురోగమనాన్ని సాధించాయి. 2021, సెప్టెంబర్ 25న విడుదల చేసిన ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి నివేదిక ప్రకారం.. జాతీయ సగటులో తలసరి ఆదాయం ఆధారంగా అత్యంత ధనిక రాష్ట్రాలుగా ఐదు రాస్త్రాలు గుర్తింపు పొందాయి. 2014లో ఏర్పడిన తెలంగాణ అతి తక్కువ కాలంలోనే ధనిక రాష్ట్రాల్లో దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. ఢిల్లీ, హర్యానా రెండు, మూడో స్థానంలో ఉన్నాయి. మహారాష్ట్ర, భారతదేశ జీడీపీలో కీలక కంట్రిబ్యూటర్‌గా మిగిలిపోయినప్పటికీ, తలసరి ఆదాయంలో మొదటి ఐదు స్థానాల్లో స్థానం పొందలేదు.

తెలంగాణ: 176.8%, ఢిల్లీ: 167.5%, హర్యానా: 176.8%, మహారాష్ట్ర: 150.7%, ఉత్తరాఖండ్: 145.5%

**తలసరి ఆదాయం ప్రకారం పేద రాష్ట్రాలు**

తలసరి ఆదాయం ప్రకారం భారతదేశంలో ఉత్తరప్రదేశ్, బీహార్ అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రాలుగా ఉన్నప్పటికీ, జాతీయ సగటులో వరుసగా 43.8% మరియు 39.2% వద్ద అత్యల్ప తలసరి ఆదాయాన్ని కలిగి ఉన్నాయి.

బీహార్: 39.2%ఉత్తరప్రదేశ్: 43.8%, మధ్యప్రదేశ్: 46.1%, రాజస్థాన్: 51.6%, ఛత్తీస్‌గఢ్: 52.3%

ఐదు దక్షిణాది రాష్ట్రాలు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ మరియు తమిళనాడులు మార్చి 2024 నాటికి భారతదేశ జీడీపీలో 30% వాటాను కలిగి ఉన్నాయి, ఇది 1991లో జాతీయ సగటు కంటే తక్కువగా ఉంది. పశ్చిమ బెంగాల్, ఒకప్పుడు 1960?61లో జీడీపీలో 10.5% వాటాను కలిగి ఉంది, ప్రస్తుతం స్థిరమైన క్షీణత కేవలం 5.6%కి చేరుకుంది. దాని తలసరి ఆదాయం కూడా జాతీయ సగటులో 127.5% నుంచి 83.7%కి పడిపోయింది, ఇది రాజస్థాన్, ఒడిశా వంటి రాష్ట్రాల కంటే తక్కువ. ఉత్తరప్రదేశ్ వాటా 1960?61లో 14% నుంచి 9.5%కి పడిపోయింది. బీహార్ మూడవ అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రంగా ఉన్నప్పటికీ 4.3% మాత్రమే అందించింది.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com